

# మనం

తూర్పు పశ్చిమ, జిల్లాలు

బుధవారం 16-07- 2025

4 పేజీలు




# జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచంద్ర కి వినతి పత్రం అందజేసిన నన్నేటి పుష్ప రాజ్



**భీమవరం, జూలై 15,మనం బ్యూరో :** రాష్ట్రంలో దళితులపై మరియు వారి యొక్క ఆస్తుల పై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్పరాజ్ అన్నారు. ఈ సందర్భంగా భీమవరం బి.వి రాజు కాలేజ్ గెస్ట్ హౌస్ నందు జాతీయ ఎస్సీ కమిషన్ మెంబర్ వడ్డేపల్లి రామచంద్ర కి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా పుష్ప రాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై దాడులు ఎక్కువ జరుగుతున్నాయని ముఖ్యంగా ఎన్నో ఏళ్లుగా దళితులు తలదాచుకుంటున్న ఇళ్ల పై ఏ విధమైన నోటీసులు లేకుండా ఉండి నియోజకవర్గంలో తొలగించడం దారుణం అని అలాగే ఏకపక్ష నిర్ణయంతో దళితుల ఇళ్ల కు ఉన్న విద్యుత్ మీటర్లు తొలగించడం చాలా దారుణమని అలాగే తణుకు నియోజవర్గం ఆరవెల్లి గ్రామంలో మాల, మాదిగలు అన్నదమ్ముల భావంతో కలిసి ఉండే మాదిగలు మాలలపై దాడి చేసిన ప్రధాన నిందితుడు ప్రతాప్ ను అరెస్టు చేసి రిమాండ్ పంపాలి దళితులు పై దాడి జరిగినప్పుడు పోలీసులు అప్రమత్తమై గొడవలు లేకుండా చూడాలని కమిషన్ కు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్సీ కమిషన్ మెంబర్ రామచంద్రన్ స్పందిస్తూ చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నేతల సువర్ణ రాజు, జిల్లా అధ్యక్షులు ఇంటి సుందర్ కుమార్,భీమవరం నియోజవర్గ యువజన విభాగం అధ్యక్షులు పిట్టా వినోద్ కుమార్, భీమవరం పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షులు ఇది ప్రవీణ్ జిల్లా మహిళా మోర్చే ప్రధాన కృష్ణ కార్యదర్శి మాట్ట ఝాన్సీ రాణి రాష్ట్ర మహిళా కార్యదర్శిఆకుమర్తి బేబీ రాణి, తదితరులు పాల్గొన్నారు.ం

# మంత్రి రవీంద్ర ను సన్మానించిన సర్పంచ్ రంబాల రమేష్



**కాట్రేనికోన జులై 15 మనం** న్యూస్. సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం కాట్రేనికోన గ్రంధి నాగేశ్వరావు కల్యాణ మండపం నందు నిర్వహించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మైన్స్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ను ఉప్పూడి గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచ్ ల సమాఖ్య ప్రధాన కార్యదర్శి రంబాల రమేష్ దుస్సా లువా తో ఘనంగా సన్మానించారు

# గంజాయి రవాణాకు పాల్పడుతున్న నిందితుల అరెస్టు

## 5 మందిపై కేసు నమోదు



**గొల్లప్రోలుజూలై15.మనం న్యూస్** :గంజాయి రవాణాకు పాల్పడుతున్న ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకుని 4 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పిఠాపురం సిఐ జి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం సాయంత్రం గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. గొల్లప్రోలు శివారులో గంజాయి రవాణా జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు 15 వ తేదీ మధ్యాహ్నం ఎస్ ఐ ఎన్ రామకృష్ణ తన సిబ్బందితో పట్టణ శివారులోని నల్లం వారి లేఅవుట్ వద్దకు వెళ్ళగా గంజాయిని సమానంగా పంచుకోవడానికి గమనించి కాకినాడ రేచర్ల పేట కు చెందిన కడియపు ప్రేమ్ కుమార్, నక్కపల్లి మండలం రాజంపేటకు చెందిన మడ్డు లోకేష్, పిఠాపురం మంగయ్ అమ్మ రావు పేటకు చెందిన ధనాల మనోహర్, యు కొత్తపల్లి మండలం మూలపేట గ్రామానికి చెందిన రామిశెట్టి దుర్గాప్రసాద్, మరో మైనర్ బాలుడి ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుండి నాలుగు కిలోల గంజాయి, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను పోలీస్ స్టేషన్ తరలించి విచారించగా కాకినాడ రేచర్ల పేటకు చెందిన ఇద్దరు వ్యక్తులు నక్కపల్లిలో గంజాయి సరపరా చేసే వ్యక్తి వద్ద నుండి గంజాయి తీసుకొని గొల్లప్రోలు చేరుకోగా అప్పటికే సదరు గంజాయి కోసం నల్ల వారి లేఔట్ వద్ద వేచి ఉన్న పిఠాపురం, మూలపేట గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులు సమానంగా పంచుకొని కొంత సరుకు సొంతంగా వాడుకొని, మిగిలిన సరుకును ఎక్కువ రేటుకు అమ్ముకొని డబ్బులు సంపాదించాలని నిందితులు తెలిపినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు వివరించారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు ప్రయోజనం

## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**కొత్తపేట జూలై 15 మనం న్యూస్.** ఆదాయం వచ్చే వాణిజ్య పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. కొత్తపేట మండలం వానపల్లి గ్రామంలో సర్వే సాయి ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్, జిల్లా ఉద్యానవనశాఖ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఆయిల్ ఫామ్ తోటల విస్తరణ మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ మెగా మేళాకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో వంట నూనెల వినియోగం పెరగడంతో విదేశాల నుంచి పామాయిల్ దిగుమతి చేసుకుంటున్నామని, ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు ప్రోత్సాహానికి చర్యలు చేపట్టిందన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పూర్తిగా వ్యవసాయ ఆధారిత జిల్లా కావడంతో పాటు ఇటువంటి భారీ పరిశ్రమలు లేవన్నారు. సాంప్రదాయ పంటలైన వరి, అరటి పంటలకు ఆదాయం తగ్గిపోవడంతో పాటు తరచూ ప్రకృతి వైపరీత్యాలకు లోనై రైతులు నష్టపోతున్నారన్నారు. ఈ సందర్భంలో ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోని మార్కెటింగ్ సమస్యలేని ఆయిల్ ఫామ్ సాగు రైతులకు



మేలు చేస్తుందన్నారు. రైతులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకే వాణిజ్య పంటల సాగుకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఆయిల్ ఫామ్ సాగు కోసం ఎకరానికి సుమారు 50,000 రాయితీలు ప్రభుత్వ అందిస్తుందన్నారు. తోటలో అంతరపంటల సాగుకు అవకాశం ఉంటుందన్నారు. చీడపీడల బెడద తక్కువగా ఉంటుందని వ్యాఖ్యానించారు. మొక్క నాటిన నాలుగో ఏడాది నుంచే ఉత్పత్తి మొదలై 30 ఏళ్ల వరకు ఆదాయం పొందవచ్చన్నారు. రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై దృష్టి సారించాలని కోరారు. అంతర పంటలతో కలిపి ఆయిల్ ఫామ్ సాగు వల్ల ఎకరాకు సుమారు రెండు లక్షల వరకు ఆదాయం పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి బివి రమణ సర్వే ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్





లిమిటెడ్ జనరల్ మేనేజర్ కేజే ప్రభాకర్ రావు, వానపల్లి సర్పంచ్ పల్లి భీమారావు, నాయకులు కార్యకర్తలు సుమారు 200 మంది రైతులు పాల్గొన్నారు.

# గ్రహణం మొర్రి, వినికిడి సమస్యలు ఉన్నవారికి ఉచిత శస్త్ర చికిత్స

## ఆచంట ఎంపిడిఓ బి. కృష్ణమోహన్.

**ఆచంట, జులై 15 మనం న్యూస్ :** గ్రహణం మొర్రి, వినికిడి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తారని ఆచంట మండలం ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి( ఎంపిడిఓ), బి కృష్ణమోహన్ తెలియజేశారు.మంగళవారం ఆచంట మండలం ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులకు ఎంపీడీవో బి కృష్ణమోహన్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ బి కృష్ణమోహన్ మాట్లాడుతూ ఈనెల 21 తారీకున సోమవారం పెనుగొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆచంట నియోజకవర్గం స్థాయిలో నిర్వహించే కార్యక్రమములో భాగంగా దివ్యాంగుల ఉపకరణాల అర్హత నిర్ధారణ శిబిరంలో శారీరిక,దృష్టిపరంగా వైకల్యం ఉన్నవారికి బ్యాటరీ వాహనాలు, కళ్ళజోళ్ళు కు వివరాలు సేకరణతో పాటు గ్రహణం మొర్రి, వినికిడి సమస్యలు ఉన్నవారికి సుమారు మూడు లక్షల రూపాయలు ఖర్చయ్యే శస్త్ర చికిత్స జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా చేసేందుకు



వివరాలు నమోదు చేస్తారని, కాబట్టి ఈ సదా అవకాశాన్ని ఆచంట మండలంలో అవసరత గల దివ్యాంగులను గుర్తించి వారు సద్వినియోగం చేసుకునేలా సచివాలయం సిబ్బంది ద్వారా చర్యలు చేపట్టామని తెలియజేశారు.అంతేకాకుండా గ్రామాల్లో మౌలిక వసతులు అయినటువంటి సదుపాయాలు అన్ని ప్రాంతాల్లో రోడ్లు డ్రైన్లు వీది దీపాలు నెట్ కనెక్షన్, మరుగుదొడ్లు వంటివి ఉన్నాయో లేదో నిర్ధారించి గ్యాప్ అనాలసిస్ ద్వారా ప్రభుత్వానికి నివేదించే ప్రక్రియ పూర్తి చేయాలని ఆధార్ నమోదు కేంద్రాలు సేవలను అందించాలని, అన్ని సర్వేలను 100% పూర్తి చేయాలని, ఇంటింటికి చెత్త సేకరణ చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలను జారీ చేశారు, పిజిఆర్ఎస్ అర్జీలు సకాలంలో పరిష్కారం చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కె.బులి సూరన్న, ఆచంట గ్రామపంచాయతీ సీనియర్ కార్యదర్శి జీవీఎన్ఎల్ నరసింహారావు(నాగబాబు), చంద్రశేఖర్, పెనుమంచి గ్రామ పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, జానకి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పేరుతో వేసే మొక్కకి రోజు నీరు పోసి ప్రాణం పోద్దాం

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ.

**జగ్గంపేట జూలై15 మనం న్యూస్ :** భారత ప్రభ్యుత్వం మై భారత్ కాకినాడ జిల్లా వారి సహకారంతో మణిర్ణికర్ణిక యువజన సంఘము ఆధ్వర్యంలో ఏక్ పేడ్ మా కే నామ్ కార్యక్రమం స్థానిక గోకవరం రోడ్ లోని జగ్గంపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో నిర్వచడం జరిగింది . ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు భారత దేశం అంతా తల్లి పేరు మీద మొక్క నాటే కార్యక్రమం జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ లో వినూత్నంగా ఈ కార్యక్రమం జరుగుతుందని యువత అంత అమ్మ మీద చూపించే ప్రేమ ఈ మొక్క మీదచూపించాలని,భవిష్యత్తు తరాలకు కలుషితం లేని పర్యావరణాన్ని అందించాలని అన్నారు .టీం మణికర్ణిక నిస్వార్థంగా చేసే సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమాన్ని మన జిల్లాలో మన నియోజక వర్గంలో జరగడం హర్షనీయం అన్నారు. మణికర్ణిక యువజన సంఘ అధ్యక్షులు గున్నాబత్తుల పూజా అనూష మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ . పర్యావరణ పరిరక్షణ కూడా




అమ్మ తోనే సాధ్యం అని అమ్మ మీద ప్రేమ తో మనం వేసే మొక్కకి రోజు నీరు పోసి ప్రాణం పోద్దాం అని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ చెన్నారవు మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని విద్యార్థులు అంతా పర్యావరణ పరిరక్షణకు కృషి చేయ్యాలని కోరారు .అనంతరం పర్యావరణ పరి రక్షణ మీద పెట్టిన వ్యా సరచన పోటీలలో విజేతలకు గా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సర్టిఫికెట్,




మేమేంటోను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతుల మీదగా అందించారు. ఈ కార్యక్రమంలో ఎం డి ఓ ఏవిఎస్ చంద్రశేఖర్, టిడిపి నాయకులు ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, టీం మణికర్ణిక ఉప అధ్యక్షులు శ్రీనివాస్, టీం సభ్యులు వీరబాబు, చిక్కాల మణికంఠ, రమేష్, స్వామి, నాని, మణికంఠ, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

## అతిక్రమిస్తే కఠిన చర్యలు

## డి.ఎస్.పి రవిచంద్ర






**బిజంగారెడ్డిగూడెం రూరల్ జులై 15(మనం న్యూస్) :** బిజంగారెడ్డిగూడెం పట్టణంతో పాటు మండలాల్లో ఉన్న ఆటో డ్రైవర్లు రోడ్డు నిబంధనలు పాటించాలని ఎవరైనా అతిక్రమించి న యెడల ప్రయాణికులకు ఆటంకం కలిగించిన కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ రవిచంద్ర హెచ్చరించారు మంగళవారం జంగారెడ్డిగూడెం సర్కిల్ పోలీస్ స్టేషన్లో ఆటో డ్రైవర్లను పోలీస్ స్టేషన్కి పిలిచి ట్రాఫిక్ ఎస్ఐ కుటుంబరావు పర్యవేక్షణ లో ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు ఈ సందర్భంగా డిఎస్పి రవిచంద్ర సర్కిల్ ఇన్స్పెక్టర్ సుభాష్ ఎస్ఐ జబీర్ మాట్లాడుతూ ఆటో నడిపే ప్రతి ఒక్కరు విధిగా డ్రైవింగ్ లైసెన్స్ ప్రమాద బీమా కలిగి ఉండాలన్నారు రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ ఆటోలు ఆపి ప్రయాణికులకు ఇబ్బంది కలిగించవద్దాన్నారు. ప్రయాణికులను ఎక్కించుకునేటప్పుడు దించేటప్పుడు రోడ్డుకు పూర్తిగా పక్కకు వెళ్లి ఆపాలన్నారు.డిజె సౌండ్లతో వెనక వచ్చే వారికి ఇబ్బంది కలిగిస్తే అటువంటి వారిపై యాక్షన్ ఉంటుందని అన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించవద్దాన్నారు.ఆటోలో ప్రయాణించే వారితో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో 20 ఆటో యూనియన్లతోపాటు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుభాష్, ఎస్సై జబీర్, ట్రాఫిక్ ఎస్ఐ కుటుంబరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గంజాయి రవాణాకు పాల్పడుతున్న నిందితుల అరెస్టు

## 5 మందిపై కేసు నమోదు



**గొల్లప్రోలుజూలై15.మనం న్యూస్ :** గంజాయి రవాణాకు పాల్పడుతున్న ఐదుగురు యువకులను అదుపులోకి తీసుకుని 4 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు పిఠాపురం సిఐ జి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం సాయంత్రం గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. గొల్లప్రోలు శివారులో గంజాయి రవాణా జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు 15 వ తేదీ మధ్యాహ్నం ఎస్ ఐ ఎన్ రామకృష్ణ తన సిబ్బందితో పట్టణ శివారులోని నల్లం వారి లేఅవుట్ వద్దకు వెళ్ళగా గంజాయిని సమానంగా పంచుకోవడానికి గమనించి కాకినాడ రేచర్ల పేట కు చెందిన కడియపు ప్రేమ్ కుమార్, నక్కపల్లి మండలం రాజంపేటకు చెందిన మద్దు లోకేష్, పిఠాపురం మంగయ్ అమ్మ రావు పేటకు చెందిన ధనాల మనోహర్, యు కొత్తపల్లి మండలం మూలపేట గ్రామానికి చెందిన రామిశెట్టి దుర్గాప్రసాద్, మరో మైనర్ బాలుడి ని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుండి నాలుగు కిలోల గంజాయి, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను పోలీస్ స్టేషన్ తరలించి విచారించగా కాకినాడ రేచర్ల పేటకు చెందిన ఇద్దరు వ్యక్తులు నక్కపల్లిలో గంజాయి సరఫరా చేసే వ్యక్తి వద్ద నుండి గంజాయి తీసుకొని గొల్లప్రోలు చేరుకోగా అప్పటికే సదరు గంజాయి కోసం నల్ల వారి లేఔట్ వద్ద వేచి ఉన్న పిఠాపురం, మూలపేట గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులు సమానంగా పంచుకొని కొంత సరుకు సొంతంగా వాడుకొని, మిగిలిన సరుకును ఎక్కువ రేటుకు అమ్ముకొని డబ్బులు సంపాదించాలని నిందితులు తెలిపినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచనున్నట్లు వివరించారు.

# ఐటీసీ మంగళ్‌దీప్ ఆధ్వర్యంలో సిక్స్త్ సెన్స్ ప్యానెల్ కార్యక్రమం



**గాంధీనగర్ జులై 15 మనం న్యూస్:** భారతదేశంలోని ప్రముఖ అగర్ బత్తి బ్రాండ్ అయిన ఐటీసీ మంగళ్‌దీప్, తన సిక్స్త్ సెన్స్ ప్యానెల్ కార్యక్రమం కింద ప్రత్యేక సువాసన శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసిన 30 మంది దృష్టి లోపం ఉన్న వ్యక్తులను హైదరాబాద్‌లో సత్కరించింది. ఈ కార్యక్రమం సిక్స్త్ సెన్స్ ప్యానెల్ సభ్యుల సంఖ్యను 180 మందికి విస్తరించడానికి కూడా దారితీసింది. ప్రస్తుతం వీరిలో ప్రముఖ విద్యా మరియు వృత్తిపరమైన నేపథ్యాల నుండి పాల్గొంటున్నారు. 2021లో ప్రారంభించబడిన సిక్స్త్ సెన్స్ ప్యానెల్ ను సువాసన అభివృద్ధి ప్రక్రియలో దృష్టి లోపం ఉన్న వ్యక్తులను భాగస్వామ్యం చేయడానికి ఒక ప్రత్యేకమైన కార్యక్రమంగా రూపొందించినట్టు ఐటిసి అగర్బత్తి %ఌ% మ్యాచెస్ విభాగం , డివిజనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ గౌరవ్ తాయల్ తెలిపారు. చెన్నై, కోల్‌కతా, ముంబై, ఢిల్లీ మరియు హైదరాబాద్‌లలో 180 మందికి పైగా సభ్యులకు శిక్షణ ఇవ్వబడిందన్నారు. విస్తరించిన సిక్స్త్ సెన్స్ ప్యానెల్ ఈ ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయాన్ని సూచిస్తుందని, జూన్‌లో రెండు శిక్షణా కార్యక్రమాల ద్వారా నిర్వహించబడిన ఈ కార్యక్రమం సువాసన మూల్యాంకన నైపుణ్యాలను పదును పెట్టడం , ఘ్రాణ ఉచ్చారణను మరింత మెరుగు పరచటంపై దృష్టి పెట్టిందన్నారు. ఈ కార్యక్రమాలలో పాల్గొన్న వారిలో చాలామంది ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్నారని, ఉన్నత విద్యలో నిమగ్నమై ఉన్నారు లేదా సామాజిక రంగ సంస్థలతో సంబంధం కలిగి ఉన్నారని అన్నారు. "సిక్స్త్ సెన్స్ ప్యానెల్ 4 సంవత్సరాల క్రితం ప్రారంభమైంది. ఇప్పుడు మంగళ్‌దీప్ వద్ద ఎంపిక చేసిన సువాసన సమర్పణలను మేము ఎలా అభివృద్ధి చేస్తాము మరియు మెరుగుపరుస్తాము అనే దానిలో అంతర్భాగంగా రూపాంతరం చెందిందన్నారు. సహజంగా అధికమైన ఘ్రాణ ఇంద్రియ జ్ఞానం ఉన్న వ్యక్తులతో కలిసి పనిచేయటం వల్ల సాంప్రదాయ పరీక్షా పద్ధతులకు మించి విలువైన దృక్పథాలు మాకు లభిస్తున్నాయని, రాబోయే రోజుల్లో దృష్టి లోపం ఉన్న సమాజంతో మరింత అర్థవంతమైన, ఆకర్షణీయమైన భాగస్వామ్యాన్ని చేసుకోవాలని మంగళ్‌దీప్ వద్ద మేము ఎదురుచూస్తున్నాము" అని అన్నారు.

# ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నాం

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





**కొత్తపేట జూలై 15 మనం న్యూస్.** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. మంగళవారం కొత్తపేట మండలం బిళ్లకుర్రు, వానపల్లి గ్రామాల్లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలతో మమేకమై కూటమి అధికారంలోకి వచ్చాక జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించడం ద్వారా మహిళలకు భారం తప్పిందన్నారు. తల్లికి వందనంతో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి నగదు జమ చేసామన్నారు. వైసిపి హయాంలో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ఎన్నో పనులు చేపట్టామని ఆయన తెలిపారు. అనంతరం ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన పలువురు ఎమ్మెల్యే బండారు వద్ద తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యం లో ప్రతీ మంగళవారం నిర్వహణ.

**జగ్గంపేట జులై 15, మనం న్యూస్ :** జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట పట్టణం స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో జగ్గంపేట జనసేన ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం డొక్కా సీతమ్మ క్యాంటీన్ నిర్వహిస్తున్నారు.ఈ రోజు అన్నదానం కార్యక్రమం ని జగ్గంపేట నియోజకవర్గం జనసేన నాయకులు హాజరై క్యాంటీన్ ను ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ మా నాయకుడు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్ గత సార్వత్రిక ఎన్నికల అనంతరం నుంచి నిర్వహిస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మాధవు వీరబాబు కురుమల్ల నాగేశ్వరావు,గంధం శ్రీను,సత్తి సోమరాజు,అంకం ఓం, శ్రీమన్నారాయణ, డ్రిల్ మాస్టర్, పులిప్రసాద్, శివరామకృష్ణ, మిరియాల రాజు, పార్సి శ్రీనివాస్ ఇతరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల ఆధ్వర్యంలో మెడిటేషన్ ఫర్ నేషన్ వారోత్సవాల ర్యాలీ

## ర్యాలీ లో పాల్గొన్న ఎ.సాయికుమారి చైర్ పర్సన్ సీనియర్ సివిల్ జడ్జ్




**కొత్తపేట జూలై 15 మనం న్యూస్.** జిల్లా న్యాయాధికారి సంస్థ రాజమండ్రి వారి ఆదేశాల మేరకు మెడిటేషన్ ఫర్ నేషన్ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం కొత్తపేట కమ్మిరెడ్డి పాలెం జంక్షన్ నుండి బస్టాండ్ వరకు, అక్కడ నుండి కోర్టు వరకు కాలినడకన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి సాయి కమారి మాట్లాడుతూ మధ్య వర్తిత్వం ద్వారా స్నేహపూర్వకంగా కేసులు పరిష్కారం చేసుకోవడం వల్ల సమయం ధనం ఆదా అవడంతోపాటు సమస్య సత్వరమే పరిష్కారం అవుతుంది అన్నారు. ఈనెల 10వ తేదీ నుండి 16వ తేదీ వరకు మధ్య వర్తిత్వంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోర్టు ఆవరణలో స్టాల్స్ ఏర్పాటు ద్వారా మధ్యవర్తిత్వం గురించి అవగాహన చేస్తున్నామన్నారు. పెండింగ్ లో ఉన్న క్రిమినల్ సివిల్ కేసులను, మోటారు వాహనాల కేసులను మధ్యవర్తిత్వం ద్వారా కక్షిధారులు పరిష్కరించుకోవచ్చు అన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దీనికి సంబంధించి ఐదుగురు న్యాయవాదులుకు శిక్షణ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతల మోహన్ రావు, కె.వెంకటరెడ్డి, ఏపీపీ, జి.పి నాయుడు, ఏ.జి.పి, బండారు రామకృష్ణ, బార్ సెక్రెటరీ, ఏ.టి.ప్రభాకరరావు, అల్లు భాస్కరరావు, పి దొరబాబు, టీఎంకే. శర్మ, డి.బాలప్రతాప్, వై.ఆదినారాయణ, టీ. ఎస్. సత్యమోహన్ జి.ప్రసాద్, వై. వెంకటేశ్వరరావు, ఎస్వి.జి రెడ్డి, ఎస్. వెంకటేశ్వరరావు, పి.సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆలమూరు ఏఎంసి పాలకవర్గ ప్రమాణస్వీకారం ఏర్పాట్లు పరిశీలన

## ఏర్పాట్లను పరిశీలనలో పాల్గొన్న బండారు శ్రీనివాస్, కూటమి నాయకులు.





**ఆలమూరు జూలై 15 మనం న్యూస్.** ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం ఈనెల 20న జరగనునందున ఏర్పాట్లను కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. ఆలమూరు మండల కూటమి నాయకులతో కలిసి ఆయన స్థానిక ఏఎంసి కార్యాలయం తోపాటు పాలకవర్గ ప్రమాణ స్వీకారం నిర్వహించనున్న మెయిన్ రోడ్ లోని ఆర్ఎస్ఎన్ కన్వెన్షన్ హాల్ ను పరిశీలించిన ఏర్పాట్లు పై పలువురు నాయకులు సూచనలు సలహాలను స్వీకరించారు. ఆలమూరు ఎఎంసి చైర్పర్సన్ గా మడికి గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకురాలు కొత్తపల్లి వెంకటలక్ష్మి నియమితులైన సంగతి తెలిసిందే. ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్ కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కొత్తపేట జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ తో పాటు పలువురు ప్రముఖులు, నాయకులు అధికారులు పాల్గొంటారని అందువలన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని పలువురు సూచించారు. ఏర్పాట్లు పరిశీలనలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# యువతలో నైపుణ్యం అవసరం




**జంగారెడ్డిగూడెం రూరల్ జులై 15(మనం న్యూస్)** జంగారెడ్డిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ యువ నైపుణ్య దినోత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో యువత నైపుణ్యం కీలక పాత్ర పోషిస్తుందన్నారు దేశ అభివృద్ధికి టెక్నాలజీ తో పాటు వ్యక్తిగత నైపుణ్యాలు అవసరమని దేశంలో ఉద్యోగాలు లేకపోవటానికి ప్రధాన కారణం వ్యక్తిగత నైపుణ్యం లేకపోవడమేనని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకబృంద విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎం ఎస్ ఎం ఈ పార్కులకు నియోజకవర్గానికి 50 - 100 ఎకరాలను గుర్తించాలి

## మంత్రి నాదెండ్ల

### ఏటా 15 శాతం వృద్ధిరేటు లక్ష్యంతో జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ లను రూపొందించండి

*జిల్లా స్థూల ఉత్పత్తిని రెట్టింపు చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి- విజన్ యాక్షన్ ప్లాన్ సమీక్షా సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్*







**ఏలూరు, జూలై 15 మనం ప్రతినిధి :** జిల్లాలో ప్రతీ నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటుచేసేందుకు 50 నుండి 100 ఎకరాల భూమిని వెంటనే గుర్తించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో మంగళవారం జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ లపై అధికారులతో మంత్రి సమీక్షించారు. జిల్లా కలెక్టర్ సెల్వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణయ్య (చంటి), సొంగా రోషన్ కుమార్, మద్దిపాటి వెంకటరాజు, ఎస్పీ కె. పి.ఎస్. కిషోర్, జేసి పి. ధాత్రిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయాల మేరకు స్వర్ణాంధ్రఏ2047 లక్ష్యాలకు అనుగుణంగా జిల్లా, నియోజకవర్గాల విజన్ యాక్షన్ ప్లాన్ లను ఏటా 15 వృద్ధిరేటు లక్ష్యంతో జిల్లాలో పటిష్టంగా అమలు చేసేందుకు నియోజకవర్గ ప్రత్యేక అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, వచ్చే సమావేశం నాటికి విజన్ యాక్షన్ ప్లాన్ తుది ప్రణాళికను స్వల్పకాలిక, దీర్ఘకాలిక లక్ష్యాలతో సిద్ధంచేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న నూతన పారిశ్రామిక విధానం ద్వారా పరిశ్రమల స్థాపనకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి, ప్రధాన నగరం విజయవాడ ఏలూరు నగరానికి దగ్గరలో ఉండడం, జాతీయ రహదారి, రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉండడంతో పారిశ్రామికవేత్తలు జిల్లాలో పరిశ్రమల స్థాపనకు మొగ్గు చూపుతున్నారని, జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన మంచి వాతావరణాన్ని కల్పించి,, పరిశ్రమల స్థాపనకు అవసరమైన భూములను గుర్తించడంతోపాటు, ప్రాథమిక మౌలిక సదుపాయాలు కల్పించినట్లయితే పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు స్థాపించేందుకు ముందుకువస్తారన్నారు. పరిశ్రమల స్థాపనతో స్థానిక ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడతాయని, జిల్లా స్థూల ఉత్పత్తి మరింత పెరుగుతుందన్నారు. జిల్లాలో వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలైన ఆక్వా, ఉద్యానవనాలు రంగాలలో అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపనతో జిల్లా స్థూల ఉత్పత్తిని రెట్టింపు చేసేలా వివిధ శాఖల అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో స్థూల ఉత్పత్తి 72 వేల 314 కోట్ల రూపాయలు కాగా, అందులో 60 శాతం వ్యవసాయం, 35 శాతం ఆక్వా, 19 శాతం ఉద్యానవనాలు నుండి వస్తుందన్నారు. జిలాల్లో ఆయిల్ పామ్ విస్తరణకు ఎన్నో అవకాశాలు ఉన్నాయని, క్రాప్ డైవర్షన్ పథకం కింద మరింత విస్తీర్ణంతో ఆయిల్ పామ్ సాగు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిలాల్లో రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకుంటానని, పంచాయతీ రాజ్, రహదారులు, భవనాల శాఖకు అదనంగా నిధులు వచ్చేలా కృషి చేస్తానన్నారు. ఏలూరు నగరం పరిసరాలలో ఎన్నో ఇంజనీరింగ్ కళాశాలలు, వైద్య కళాశాలలు ఉన్నాయని, ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ తో సేవా రంగంలో పెద్దఎత్తున సంస్థలు ఏర్పాటుచేయవచ్చన్నారు. ప్రజల అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పాలన సాగించాలన్నారు. జిల్లాలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా , లో ఓల్టేజ్ సమస్యలు లేకుండా మండల స్థాయిలో సమీక్ష చేసుకుని చర్యలు తీసుకోవాలన్నారు. పాడి పశువుల కొనుగోలుకు రైతులకు ప్రభుత్వం అందించే సబ్సిడీ లోన్లపై అవగాహన కలిగించాలని, ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి, ప్రతీ పాడి రైతు ప్రభుత్వ పథకాలు సదివినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించి ఆయా గ్రామాల లో రోడ్లు, త్రాగునీరు, విద్యుత్, డ్రేనేజి వంటి ప్రాధమిక సదుపాయాల కల్పలనపై చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 100 ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల లక్ష్యానికిగాను ఇప్పటివరకు 27 యూనిట్లు ఏర్పాటుచేశామని, నూజివీడులో పెద్దతరహా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించామని, మిగిలినవి నిర్దేశించిన సమయంలోగా ఏర్పాటుచేస్తామన్నారు. చింతలపూడి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుచేయడం జరిగిందని, మిగిలిన నియోజకవర్గాలలో త్వరలో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రస్తుత ఏడాదిలో 40 వేల ఎకరాలలో ప్రకృతి సాగును అమలు చేస్తున్నామని, ఆయిల్ పామ్ పంటను మరో 13 వేల హెక్టార్లలో విస్తరించనున్నామన్నారు. జిల్లాలో పర్యాటకాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, పోలవరం.కొల్లేరు ప్రాంతాలతో పాటు టెంపుల్ టూరిజం ను కూడా అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో 3 ప్రాంతాలలో ఫైవ్ స్టార్ హెూటల్స్ నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపామన్నారు. జిల్లాలో ప్రాథమిక సౌకర్యాలైన రోడ్లు, గృహనిర్మాణ, త్రాగునీరుకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చి కల్పిస్తున్నామని, ఉచిత గ్యాస్ పథకాన్ని నూరు శాతం అమలు చేస్తున్నామన్నారు. సౌర విద్యుత్ లో లక్ష్యాన్ని పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా, నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ ను పటిష్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశంలో 50 ప్రాంతాలలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నదని, వాటిలో మన రాష్ట్రానికి 3 ప్రాజెక్టులు మంజూరయ్యేలా ప్రయత్నిస్తున్నామన్నారు. ఏలూరు జిల్లాలో కొల్లేరు ప్రాంతాన్ని పెద్ద పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలో ఉందన్నారు. . జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామివేత్తలకు అవసరమైన భూములు అందించేందుకు, వాటిలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిర్దిష్టమైన సమయాన్ని నిర్ణయించాలన్నారు. జిల్లాలో పండిన పంటలకు అధిక లాభాలు వచ్చేలా ఇక్కడే ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటే స్థానిక రైతాంగం లాభపడుతుందన్నారు. జిల్లాలోని కొన్ని గ్రామాలలో ప్రజలకు ప్రాధమిక సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, త్రాగునీరు, అంతరాయం లేని, లో వోల్టేజ్ లేని విద్యుత్ ఆయా ప్రాంతాలకు అందించాలన్నారు. పోలవరం, కైకలూరు,పోలవరం, చింతలపూడి ప్రాంతాలలో రోడ్లు మరమ్మతులు, కొత్త రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు.

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ జిల్లాలో విద్యాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని పెంచడంతోపాటు, విద్యార్థుల స్థాయిని అనుసరించి అదనపు తరగతి గదులు నిర్మాణం, మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించేలా చూస్తున్నామన్నారు. ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఏలూరులో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని, వారికి పరిశ్రమల ఏర్పాటులో అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. ఏలూరు నియోజకవర్గంలో ఎన్నో ఇంజనీరింగ్ కళాశాలలు, వైద్య కళాశాలలు ఉన్నాయని, కోర్స్ పూర్తిచేసుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ఏలూరులో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.

దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరైనా అటవీ శాఖ వారు అభ్యంతరాల కారణంగా చేపట్టలేకపోతున్నారన్నారు. దెందులూరు నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాడిపశువుల కొనుగోలుకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంపై రైతులకు మరింత అవగాహన కలిగించాలన్నారు. చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మాట్లాడుతూ చింతలపూడి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్క్ ఏర్పాటుచేయడం జరిగిందని, ప్రవాసాంధ్రులు పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు ముందుకు వస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ప్రాథమిక అవసరాలైన రోడ్లు మంజూరుచేయాలని మంత్రి కోరారు. ఈ విషయంపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ చింతలపూడి నియోజకవర్గంలో పంచాయతీయరాజ్, రహదారులు, భవనాల శాఖకు సంబందించిన రోడ్ల మరమ్మత్తులు, కొత్త రోడ్ల నిర్మాణాలపై బుధవారం సాయంత్రంలోగా నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ గోపాలపురం నియోజకవర్గంలో ఫుడ్ పార్క్ ఏర్పాటు, టెంపుల్ టూరిజం అభివృద్ధి చేయాలనీ కోరారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధుల ద్వారాల రోడ్ల నిర్మాణం, ఐ.ఎస్. జగన్నాధపురం పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. శాసనమండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతాన్ని ముంపు బారినుండి రక్షించేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కిక్కిస, తూడు, గుర్రపు డెక్క ను తొలగించాలని కోరారు. కొల్లేరు ప్రాంతంలో ఆక్వా రంగం అభివృద్ధికి అంతరాయం, లో వోల్టేజి లేని విద్యుత్ సరఫరాను అందించాలని కోరారు.

ఎస్పీ కె.పి .ఎస్. కిషోర్ మాట్లాడుతూ ఈజీ ఆఫ్ దూయింగ్ బిజినెస్ విధానంలో పరిశ్రమల స్థాపనలో పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలన్నారు. ఏలూరు జిల్లా ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు లేని ప్రాంతమని ఇటువంటి వాతావరణంలో పారిశ్రామికవేత్తలు పరిశ్రమలస్థాపనకు ముందుకు వస్తారన్నారు. అమరావతి, విజయవాడ మన జిల్లాకు దగ్గరగా ఉండడం, ఏలూరు పరిసరాలలో ఎన్నో ఇంజనీరింగ్ కళాశాలలు, వైద్య కళాశాలలు ఉండడంతో నైపుణ్యాభివృద్ధి కేంద్రాన్నిఏర్పాటుచేసి, ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ తో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా కల్పించవచ్చన్నారు. డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బి. స్మరణ రాజ్, జంగారెడ్డిగూడెం ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, ఎం.వి. రమణ, ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ యూనిట్ల కార్యాలయాల సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కైకలూరు లో న్యాయవాదుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ




**కైకలూరు, జులై 15,మనం ప్రతినిధి :** మధ్యవర్తిత్వం – దేశం కోసం కార్యక్రమం పై జూనియర్ సివిల్ జడ్జ్ ఎం శివ కిరణ్, న్యాయవాదుల ఆధ్వర్యంలో కోర్ట్ ప్రాంగణం నుండి కైకలూరు ప్రభుత్వ హాస్పటల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ మరియు సుప్రీంకోర్టు మీడియేషన్ %డ% కన్సిలేషన్ ప్రాజెక్టు కమిటీ వారి ఆదేశానుసారం రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో "కృష్ణాజిల్లా న్యాయసేవాధికార సంస్థ" వారు 90 రోజుల పాటు మీడియేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించుచున్నారు. శిక్షణ పొందిన మీడియేటర్లు మీ కోర్టు కేసులలో మధ్యవర్తిత్వం చేసి మీ కేసులను సుహృద్భావ వాతావరణంలో పరిష్కరించుటకు కృషి చేస్తారు. కక్షిదారులు న్యాయవాదులను సంప్రదించి కేసులను మధ్యవర్తిత్వ మునకు రిఫర్ చేసుకోవాలి మధ్యవర్తి నిష్పక్షపాత తటస్థ వ్యక్తి. ఇరు పక్షాల మధ్య సంభాషణను నిర్వహిస్తారు. ఇరు పక్షాల మధ్య సమాచారం ఇచ్చి పుచ్చుకోవడానికి మార్గాన్ని కల్పిస్తారు. అంగీకారానికి రావడానికి వున్న అవరోధాలను గుర్తించి ఇరు పక్షాల యొక్క ప్రయోజనాలు గుర్తిస్తారు. అంగీకార పరిష్కార నియమాలను తయారుచేస్తారు. మధ్యవర్తిత్వ ప్రయోజనాలు త్వరితంగా సమకూరుతుంది. ఖర్చులు లేనటువంటి. సామరస్యపూర్వక పరిష్కారం లభిస్తుంది.కొత్త పరిష్కారాలను, నివారణ మార్గాలను అందిస్తుంది. మధ్యవర్తిత్వ ప్రక్రియ రహస్యంగా ఉంచబడుతుంది. ఏ రకమయిన ఆంక్షలు లేవు.కక్షిదారులే నిర్ణయ కర్తలు.మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కారమైన వ్యాజ్యాలలో, న్యాయ స్థానానికి చెల్లించిన రుసుము, సెక్షన్లు 66 (ఎ) ఆంధ్రప్రదేశ్ న్యాయ స్థానాల రుసుముల చట్టం క్రింద, తిరిగి చెల్లించబడును. వివరాలకు : 08672-223049, ఉచిత న్యాయ సహాయం కోసం – 15100.ను సంప్రదించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామచంద్రమూర్తి, పవన్ కాంత్, రాంప్రసాద్, జితేందర్, గంగాధర్ రావు, శంకర శాస్త్రి, రమాదేవి, వేంపాటి సాయి సత్యనారాయణ, కోర్టు సిబ్బంది మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ వారు టౌన్, రూరల్ పోలీసులు పాల్గొన్నారు.

# 27వ వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు

### వార్డు ప్రజల సహకారంతోనే అభివృద్ధి అంటున్న వార్డు కౌన్సిలర్ నేట్రు సుబ్బలక్ష్మి



**జంగారెడ్డిగూడెం రూరల్ జులై(మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ 27 వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు మరియు స్థానిక కౌన్సిలర్ నేట్రు సుబ్బలక్ష్మి 27వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి సహకారంతో ఐదు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడం జరిగినది వాటి నిమిత్తం డ్రైన్ లకు ఈరోజు శంకుస్థాపన చేయడం జరిగినది ముప్పిడి వీరాంజనేయులు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీలో మున్సిపల్ బోర్డు లో గెలిచిన దగ్గర నుండి జంగారెడ్డిగూడెం పలు రోడ్లు డ్రైన్ లు పోసామని పట్టణ అభివృద్ధికి చైర్ పర్సన్ అధ్యక్షతన పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ఈరోజు పట్టణంలో ఎటు వెళ్లినా మేము చేసిన అభివృద్ధి కనిపిస్తుందని మున్సిపల్ వైస్ చైర్మన్ ముప్పడి వీరాంజనేయులు తెలిపారు తర్వాత స్థానిక కౌన్సిలర్ నేట్రు సుబ్బలక్ష్మి మాట్లాడుతూ గెలిచిన దగ్గర నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ 30 సంవత్సరాల నుండి జరగని అభివృద్ధిని కేవలం నాలుగు సంవత్సరాలలోనే రోడ్లు గాని డ్రైన్లు గాని వేయడం జరిగిందని ఇప్పుడు 5 లక్షల రూపాయలతో డ్రైన్ వర్క్ మొదలుపెట్టాము 15 లక్షల రూపాయలు త్వరలో మొదలు పెట్టడం జరుగుతుందని మాకు సహకరించిన బత్తిన నాగలక్ష్మి కి మా వార్డు తరపున రుణపడి ఉంటామని అలాగే మాకు వెన్నంటు ఉంటూ నాకు ఎప్పటికప్పుడు సహకరించుకుంటూ వస్తున్న వార్డు ప్రజలందరికీ ధన్యవాదాలు తెలుపు కుంటూ ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్క నాయకులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో 29 వార్డు కౌన్సిలర్ అయినాల వెంకటరమణమూర్తి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కర్పూరం గుప్తా సీనియర్ నాయకులు బత్తిని చిన్న జెట్టి ఆదిత్య చిప్పాడా వెంకన్న నేట్రూ గణేష్ స్థానిక ప్రజలు తిడా మహేష్ పాస్టర్ భాగ్య రావు ప్రసాద్ నారాయణ హనుమంతరావు పాల్గొన్నారు.

# ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరో రెండు ఫీజర్ బాక్సులు ఏర్పాటు.....



**పాలకొల్లు, జూలై 15,మనం ప్రతి నిధి :** పాలకొల్లులో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరో రెండు ఫిజర్ బాక్స్ లను ఫౌండేషన్ చైర్మన్, మంత్రి రామానాయుడు ఏర్పాటు చేశారు. వీటిని మంగళవారం ఫౌండేషన్ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ కన్వీనర్ రావూరి వెంకట అప్పారావు మాట్లాడుతూ ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రెండు దశాబ్దాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా 2015లో నాలుగు పేజర్ బాక్సను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిని ఎక్కువమంది వినియోగించుకోవడంతో సరిపోవడంలేదని ఫౌండేషన్ చైర్మన్, మంత్రి రామానాయుడు భావించి మరో రెండు కొత్తవి ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కైలాస రథం ద్వారాను సేవలు అందుతున్నాయని తెలిపారు. 2005లో మంత్రి రామానాయుడు రాజకీయాల్లోకి రాకముందే మదర్ తెరిసా స్ఫూర్తితో ఆయన తండ్రి ధర్మారావు పేరుతో ఫౌండేషన్ సంస్థను స్థాపించి ఆనాటి నుంచి నేటి వరకు ఎన్నో సేవా కార్యక్రమాలు ద్వారా అన్ని వర్గాల ప్రజలకు సేవలందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పీతల శ్రీనివాస్, మేడిశెట్టి కేశవ, రామకృష్ణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగురు పేద రోగులకు వాకర్స్ క్లబ్ మందుల సాయం



**పాలకొల్లు, జూలై 15,మనం ప్రతి నిధి :** పాలకొల్లు పట్టణం మరియు పరిసర గ్రామాలకు చెందిన వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 6 గురు పేద రోగులకు 30 వేల రూపాయల విలువైన మందులను వాకర్స్ క్లబ్ పాలకొల్లు తరపున అధ్యక్షుడు తటవర్తి సుధాకరరావు మంగళ వారం ఉదయం కొత్త కుళాయి చెరువు వద్ద అందించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి షేక్ పీర్ సాహెబ్, కోశాధికారి పోతుల ఉమాశంకర్ రావు, ఉపాధ్యక్షులు మానెం బసవరాజు, ధనాని శ్రీరామమూర్తి సభ్యులు జవ్వాజి కల్యాణ్, నంబూరి గంగాపవన్,కర్రి కిరణ్ కుమార్, ధనాని సూర్య ప్రకాష్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మందులు అందుకున్న వారిలో బాలి ధనలక్ష్మి, గుబ్బల నహరి, శ్రీనివాసాచారి, కౌరు పెద్దింట్లు, దింటకుర్తి కరుణ సత్యశ్రీ, కుంపట్ల శ్రీనివాస్ ఉన్నారు.

# ప్రజలను చైతన్య పరిచేందుకే సైకిల్ యాత్ర



**యు.కొత్తపల్లి జూలై 15 (మనం న్యూస్):** ప్రజలను చైతన్య పరిచేందుకే సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నాను అని తెలంగాణకు చెందిన సోమారెడ్డి పరిధి సోమారం పేటకు చెందిన వెన్నెల అన్నారు మంగళవారం పిఠాపురం నియోజకవర్గం యు కొత్తపల్లి మండలంలో ఆమె సైకిల్ యాత్ర చేరుకుంది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా సాధికారత పై చైతన్యం, శిరస్త్రాణం సీటు బెల్టు వినియోగించేలా అవగాహన కల్పించేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. కొత్తపల్లి మండలం నుండి కోనపాపేట, అన్నవరం, పాడేరు, శ్రీకాకుళం చేరుకొని అనంతరం తెలంగాణ పైనవుతానని తెలిపారు. హైదరాబాదులో సైకిల్ యాత్ర ప్రారంభించి ఉభయ తెలుగు రాష్ట్రాలు తిరిగిన తర్వాత తిరిగి హైదరాబాద్ చేరుకుంటామని ఆమె పేర్కొన్నారు. ఈ సైకిల్ యాత్ర ద్వారా ప్రజలను చైతన్య పరిచేందుకు తన ఉద్దేశమని ఆమె అన్నారు.

# మాజీ మంత్రి మా పితానికి జీవితాంతం రుణపడి ఉంటా

### పెనుగొండ వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్, నక్క వేద వ్యాస శాస్త్రి.



**పెనుగొండ జులై 15 మనం న్యూస్ :** మాజీ మంత్రి, ఆచంట నియోజకవర్గం ఎమ్మెల్యే, నా ఆరాధ్య దైవం మా పితాని సత్యనారాయణకు నా జీవితాంతం రుణపడి ఉంటానని పెనుగొండ గ్రామ టిడిపి సీనియర్ నాయకులు ఈ నెల 30వ తారీఖున పెనుగొండ వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న నక్క వేద వ్యాస శాస్త్రి తెలియజేశారు.అలాగే పెనుగొండ వ్యవసాయ పరపతి సంఘం సొసైటీ చైర్మన్ గా నన్ను ఎంపిక చేసినందుకు మా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణకు తన కుటుంబపక్షంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం పూర్తి చేసుకున్న తర్వాత టిడిపి గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి శ్రమించిన వ్యక్తులకు స్థానిక ఎమ్మెల్యేల సహకారంతో అధిష్టానం ఆదేశాలతో నామినేటెడ్ పదవులను కేటాయించారు.దానిలో భాగంగా పెనుగొండ వ్యవసాయ పరపతి సంఘానికి త్రిశబ్యుల కమిటీని ఏర్పాటు చేశారు, చైర్మన్ గా నక్క వేదవేశ శాస్త్రి,సభ్యులుగా కానూరు వెంకట సత్యనారాయణ,వేంద్ర మురళి ని ఎంపిక చేశారు.ఈ సందర్భంగా పెనుగొండ వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ నక్క వేద వ్యాస శాస్త్రి మాట్లాడుతూ పెనుగొండ గ్రామంలో పెనుగొండ వ్యవసాయ పరపతి సంఘం ఏర్పడి సుమారు 70 సంవత్సరాలకు పైన అవుతుందని,ఇంతవరకు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులను చైర్మన్లుగా ఏ పార్టీ అధిష్టానం కూడా ఎంపిక చేయలేదని ఎస్సీ సామాజిక వర్గ అభివృద్ధికి కట్టుబడి ఉండే తెలుగుదేశం పార్టీకే అది సాధ్యమవుతుందని ఆనందాన్ని వ్యక్తం చేశారు.అంతేకాకుండా ఇదే సొసైటీలో 2005 నుండి 13 వరకు డైరెక్టర్ గా, 2016 నుండి 21 వరకు వైస్ చైర్మన్ గా కూడా పనిచేశానని తెలిపారు.కాబట్టి తన పదవీ కాలాన్ని వృధా చేయకుండా రైతుల పాడి,పంటల అభివృద్ధికి,వారు ఎదుగుదలకు శక్తి వంచన లేకుండా కృషి చేసి పెనుగొండ వ్యవసాయ పరపతి సంఘానికి మంచి పేరు తీసుకొస్తానని తెలియజేసి,మరొక్కసారి కూటమి ప్రభుత్వ నాయకులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి, విద్యా శాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ కి, తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

# ఘనంగా జడ్పీటీసీ నేల కిషోర్ పుట్టినరోజు వేడుకలు



**కాట్రేనికోన జులై 15 మనం న్యూస్ :** పల్లంకుర్రు వైస్సార్సీపీ గ్రామకమిటీ ఆధ్వర్యంలో కాట్రేనికోన జడ్పీటీసీ సభ్యులు నేల కిషోర్ అన్న జన్మదిన వేడుకలో భాగంగా జైభీమ్ నగర్ ప్రధాన కూడలి వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్స్ పంచారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో ఘనంగా జరుపుకోవాలని, ఆ భగవంతుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమం లో వైఎస్ఆర్సిపి గ్రామ కమిటీ అధ్యక్షులు సి హెచ్. రత్న ప్రసాద్, సెక్రటరీ కే రమేష్ బాబు ఎంపీటీసీ గిడ్డి తిరుపతి వెంకటేశ్వర రావు, (జి టి ) వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు డాక్టర్ కాట్రు సత్యనారాయణ, సాపే సూర్య ప్రకాష్,జని పెల్లి శ్రీనివాస్, కాశి కుమార్, నాగళ్ల జ్యోతి బాబు, ఎ లిపే విజయ్, ఎలిపే భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ ప్రత్యేక శిబిరం వినియోగించుకోండి...

### ఎంపీడీఓ

**కాట్రేనికోన జులై 15 మనం న్యూస్ :** ఎగ్రామీణ ప్రాంతాల్లో ఆధార్ ప్రత్యేక శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కాట్రేనికోన ఎంపిడిఓ ఎస్ వెంకట చలం కోరారు.ఈనెల 16 నుండి 18 వ తేదీ వరకు రెండు రోజులు పాటు అలాగే 22 నుండి 25 వరకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.0 నుండి ఆరు సంవత్సరాల మధ్య వయసు గల చిన్నారులకు బాల ఆధార్ 5 నుంచి 15 సంవత్సరాల వయసు దాటిన వారికి తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ సర్వీస్ లను వినియోగించుకోవాలని కోరారు. ఈనెల 16 నుండి 24 వరకు పల్లంకుర్రు, కాట్రేనికోన,చెయ్యేరు,పెనుమళ్ళ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రత్యేక ఆధార్ కార్డు శిబిరాలు నిర్వహిస్తారని ఎంపీడీవో తెలిపారు.

## లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సోము వీర్రాజు



**రాజమహేంద్రవరం జూలై 15 మనం ప్రతినిధి :** ఉండవల్లి ముఖ్యమంత్రి నివాసంలో మంత్రి నారా లోకేష్ ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసిన శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు ఈ సందర్భంగా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్ మీటింగ్ కార్యక్రమాన్ని ప్రశంసించిన సోము వీర్రాజు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అంశంలో గురువులతోపాటు తల్లిదండ్రులను కూడా భాగస్వామ్యం చేసి వారి ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం తరపున చేస్తున్న కృషిని కొనియాడుతూ భవిష్యత్తులో మరింత ఉత్సాహవంతంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల విద్యా లక్ష్యాలను అందుకునేలా మరిన్ని కార్యక్రమాలను రూపకల్పన చేయాలని ఆకాంక్షించారు.

## వాడపల్లి తరలివచ్చే భక్తులకు ఏ ఇబ్బందులు లేకుండా చూడాలి







### అధికారులతో సమావేశంలో సూచించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

**ఆత్రేయపురం జూలై 15 మనం న్యూస్.** కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారి దర్శనానికి ప్రతీ శనివారం రాష్ట్రం నలుమూలల నుంచి తరలివస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సూచించారు. గత శనివారం రెండొవ శనివారం కావడంతో అధిక సంఖ్యలో 70 వేలకు పైగా భక్తులు తరలి వచ్చిన నేపథ్యంలో మంగళవారం ఆర్డిఓ పి శ్రీకర్ ఎమ్మార్వో టి ఆర్ రాజేశ్వరరావ, ఎంపీడీవో కె ఎస్ ఎస్ వెంకట వెంకట రామన్, డి ఈ ఉదయ్ కుమార్, ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధర్ రావు తదితరులతో సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా పార్కింగ్ స్థలాలు, రోడ్లు పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో క్యూలైన్ల పెంపు, భక్తులకు అవసరమైన తాగునీరు తదితర సౌకర్యాలు ఏర్పాట్లు గురించి పలు సూచనలు చేశారు. ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటుపై వైద్యాధికారులకు, భద్రత తదితర అంశాలపై పోలీసు అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. వచ్చిన ప్రతీ భక్తుడు స్వామివారిని కనులారా దర్శించి మనోసంతృప్తితో వెళ్లాలన్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు.

## పాలకొల్లు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు






**పాలకొల్లు, జూలై 15,మనం ప్రతినిధి** :స్థానిక పట్టణంలోని పాలకొల్లు వాసవి క్లబ్ అధ్యక్షులు పాదర్తి వెంకట శివ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు రీజియన్ చైర్మన్ గుడ్ విజిట్ సందర్భంగా నిర్వహించారు. కమిటీ చైర్మన్గా మాటూరి సోమేశ్వర వెంకట రామ్ కుమార్ వ్యవహరించిన ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ వంకాయల ఎన్వి శ్యామల పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మాటూరి నర్సింహా మూర్తి,శ్రీఖా కొల్లు కామేశ్వరరావు, ఖండవిల్లి వివి రాఘవేంద్ర గుప్తా, పి కొండ ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గుణదల మేరి మాత సాక్షిగా వికలాంగురాలైన ఆడపిల్లలపై హెడ్ కానిస్టేబుల్ దాడి

### ఇద్దరు ఆడపిల్లలపై కానిస్టేబుల్ మరియు కానిస్టేబుల్ తల్లి దాష్టీకం

### వికలాంగురాలనే కనికరం లేకుండా కళ్ళ జోడు,ఫోన్స్ లాక్కున్న వైనం

### కానిస్టేబుల్ తాగి దాడీ చేశారని చెబుతున్న భాధితులు

**అమరావతి జూలై 15 ( మనం క్రైమ్ )** విజయవాడ గుణదల మేరీ మాత చర్చ రోడ్ లో చట్టాన్ని రక్షించవలసిన పోలీసులే ఆభాగ్యులపై దౌర్జన్యాలు చేస్తుంటే ఏమి చేయాలో తెలియని దుస్థితి లో సామాన్యులు ఉన్నారు.అందుకు తాజా ఉదాహరణ మాచవరం పోలిస్టేషన్ పరిధిలో జరిగింది. గుడివాడకు చెందిన వికలాంగురాలైన యువతి ఆమే స్నేహితురాలుతో విజయవాడలోని మేరి మాత గుడికి రావడం జరిగింది. అదే సమయంలో ఆగుడి దగ్గరకు ఒక హెడ్ కానిస్టేబుల్ వేమవరపు కుమార్తె గుడి వద్దకు వచ్చింది.చూపు సరిగ్గా కనపడని వికలాంగురాలైన యువతి ఫోటో తీశారనే నెపంతో వికలాంగురాలనే జాలి లేకుండా చేయి మెలి తిప్పి దౌర్జన్యంగా ఫోన్ లాక్కోవడం అంతట హెడ్ కానిస్టేబుల్ అయిన వేమవరపు సునీల్ కుమార్ మరియు అతని తల్లి మేరి మాత సాక్షిగా వికలాంగురాలుపై హెడ్.కానిస్టేబుల్ మరియు అతని తల్లి హెడ్ కానిస్టేబుల్ కుమార్తె ముగ్గురు కలసి వికలాంగురాలైన ఆయువతిపై అడ్డు వచ్చిన అతని స్నేహితురాలపై బూతులు తిడుతు కొట్టి భాధితుల ఫోన్ లు తీసుకోని వెళ్ళిపోయారు.

**మాచవరం పోలీస్ స్టేషన్ లో కథ**

అనంతరం భాధితులు మాచవరం పోలీస్టేషన్ కు వెళ్ళి ఫిర్యాధు చేయడం జరిగింది. కాని మాకు ఫోన్ లు ఇచ్చి హెడ్ కానిస్టేబుల్ సారి చెబితే వెళ్ళిపోతామని భాధితులు ఎస్ ఐ కి చెప్పడం జరిగింది. కాని ఆహంకారం అనామకులైన వారికి సారీ చెప్పడం ఏమిటని అంది.

**హెడ్ కానిస్టేబుల్ కి ఫోన్ లేదు ఇప్పుడు పిలిపించలేము :ఎస్ ఐ**

హెడ్ కానిస్టేబుల్ వేమవరపు సునీల్ కుమార్ కుటుంబ సభ్యులు స్టేషన్ కు వచ్చి చీర లాగేశారని తప్పుడు ఫిర్యాదు చేశారు. దాంతో భాధితులు సిసి ఫుటేజ్ చూపించమని కోరగా సిసి ఫుటేజ్ లో రెండు సార్లు భాధితులపై దాడి చేసినట్లు తెలింది. దాడి చేసిన హెడ్ కానిస్టేబుల్ ను పిలిపించి విచారణ చేయవలసిన ఎస్ఐ హెడ్ కానిస్టేబుల్ కి ఫోన్ లేదని కేసు కడతామని అంటు బుకాయించడం జరిగింది. అయిన హెడ్ కానిస్టేబుల్ ఎప్పుడు దోరుకుతాడో తెలియదని అది మీకు తెలుసని భాధితులతో వచ్చిన రిపోర్టర్ తో ఎదురు ప్రశ్నించడం జరిగింది. వికలాంగురాలైన యువతిపై ఆమే స్నేహితురాలపై నిర్ధాక్ష్యంగా దాడి చేసిన హెడ్ కానిస్టేబుల్ పై చర్యలు తీసుకోవాలని భాధితులు కోరుతున్నారు.

## కొల్లేరు ప్రజలకు త్రాగునీరు అందించండి

### ఎమ్మెల్సీ జయమంగళ








**ఏలూరు, జులై 15,మనం బ్యూరో ::** కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం ఆయన సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్, పీ4 సమీక్ష సమావేశంలో భాగంగా మంగళవారం ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ఏలూరు కలెక్టరేట్ లోని గౌతమి హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో ప్రభుత్వం తీసుకున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు పై చర్చ జరిగింది ముఖ్యంగా గ్రామాలలో పేదరిక నిర్మూలించడం కోసం ప్రవేశపెట్టిన పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్ట్నర్షిప్ కార్యక్రమం పైన విస్తృతంగా చర్చ జరిగింది ఈ చర్చలో భాగంగా కైకలూరు శాసనమండలి సభ్యుడు జయమంగళ వెంకటరమణ గారు మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గం లో సమస్యలపై జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ కి వివరించారు. కైకలూరు పంచాయతీలో మంచినీటి సమస్య చాలా తీవ్రంగా ఉన్న సందర్భంగా పాడైపోయిన ఫిల్టర్ బెడ్లు గత నాలుగు సంవత్సరాల నుండి రిపేరుకు నోచుకోలేదని అందువలన కైకలూరు గ్రామ ప్రజలు అపరిశుభ్రమైన నీరు త్రాగుట వలన వివిధ రకాలైన అంటూ వ్యాధులు ప్రబలుతున్నాయని తక్షణమే పాడైపోయిన ఫిల్టర్ బెడ్ లను రిపేర్ చేయించవలసిందిగా మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చారు. కొల్లేరు ప్రాంతంలో ప్రజలు పనుల కోసం సుదూర ప్రాంతాలకు వలస వెళ్లవలసిన వస్తుంది కాబట్టి కొల్లేరు లో ఉన్న ప్రధాన డ్రైన్లు ఉపాధి హామీ పథకం కింద పనులు చేయుటకు ఏలూరు కలెక్టర్ వారికి ఆదేశాలు జారీ చేయవలసిందిగా మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గంలో ఎక్కువగా ప్రజలు ఆక్వా రంగంపై ఆధారపడి ఉన్నారు కాబట్టి ఇక్కడ ప్రజలు విద్యుత్ సమస్యలతో తరచూ ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి నాణ్యమైన విద్యుత్తు నియోజకవర్గంలో అందించవలసిందిగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకువెళ్లారు.

## జగ్గంపేటలో మంత్రి , ఎమ్మెల్యే జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఇంటింటా ప్రచారం.

### ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం మాది.

### రాష్ట్ర పురపాలక, పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ.



**జగ్గంపేట జులై 15: మనం న్యూస్.** జగ్గంపేటలోకూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ నేతృత్వంలో నిర్వహించిన సుపరిపాలన తొలి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కాకినాడ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగూరి నారాయణ ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఏడాదిలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమం అభివృద్ధిని వివరిస్తూ.. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ డోర్ టు డోర్ తిరిగారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ, ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ద్వారానే మెరుగైన పాలన సాధ్యమని, ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలోనే పేద ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూ అభివృద్ధి పదంలో రాష్ట్ర ప్రభుత్వం పయనిస్తుందని సీఎం చంద్రబాబు అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్నారని మంత్రి నారాయణపేర్కొన్నారు. జగ్గంపేట శెట్టిబలిజిపేటలో విస్తృతంగా పర్యటించి ప్రజా సమస్యలను, ఏడాది పాలనపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. దీర్ఘకాలిక ప్రణాళికలతో అనుభవజ్ఞుడైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు ముందుకు తీసుకెళుతున్నారని, ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే నెహ్రూ తెలిపారు. ప్రజల అభిప్రాయాలను మై టిడిపి యాప్ లో పొందుపరిచారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ పరిశీలకులు శీలం వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ లు అడబాల భాస్కరరావు, బస్వా వీరబాబు, ఉంగరాల రాము, రాష్ట్ర టిడిపి కార్యదర్శులు ఎస్వీఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, చదరం చంటిబాబు, జగ్గంపేట టౌన్ అధ్యక్షులు పాండ్రంగి రాంబాబు, సొసైటీ చైర్మన్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మన చుట్టూ ప్రకృతిలోనే ఉండే మొక్క ఇది.. కనిపిస్తే విడిచిపెట్టకండి.. ఎందుకంటే..?



మన చుట్టూ పరిసరాల్లో ఎన్నో రకాల మొక్కలు పెరుగుతుంటాయి. వాటిల్లో ఔషధ గుణాలు ఉండే ఆయుర్వేద మొక్కలు చాలానే ఉంటాయి. కానీ వాటి గురించి చాలా మందికి తెలియదు. అలాంటి మొక్కల్లో తిప్పతీగ కూడా ఒకటి. ఇది మన చుట్టూ పరిసరాల్లోనే పెరుగుతుంది. దీన్ని చాలా మంది చూసే ఉంటారు. కానీ ఈ మొక్క తిప్పతీగ అని, ఇది ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందని, ఇందులో ఔషధ గుణాలు ఉంటాయని చాలా మందికి తెలియదు. తిప్పతీగకు చెందిన ఆకుల రసాన్ని పలు ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. ఈ ఆకుల రసాన్ని సేవిస్తే అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చు. తిప్పతీగ ఆకుల రసాన్ని రోజుకు 2 సార్లు తీసుకోవచ్చు. ఒకసారికి 1 లేదా 2 టీస్పూన్ల మోతాదులో ఈ రసాన్ని సేవించాల్సి ఉంటుంది. తిప్పతీగ రసాన్ని రోజూ సేవిస్తుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు.

**సీజనల్ వ్యాధులకు చెక్..**

తిప్పతీగ ఆకుల రసంలో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. అందువల్ల దీన్ని తాగితే శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ వ్యాధులైన దగ్గు, జలుబు, ఫ్లూ నుంచి ఉపశమనం లభిస్తుంది. తిప్పతీగ ఆకుల రసాన్ని సేవిస్తుంటే అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. శరీరంలోని వ్యర్థాలు బయటకు వెళ్లేలా చేస్తాయి. శరీరం అంతర్గతంగా క్లీన్ అవుతుంది. తిప్పతీగ ఆకుల రసంలో యాంటీ పైరెటిక్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఈ ఆకుల రసాన్ని సేవిస్తుంటే జ్వరం తగ్గుతుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. అలాగే జీర్ణశక్తి మెరుగు పడుతుంది. వివిధ రకాల జ్వరాలను తగ్గించే శక్తి ఈ రసానికి ఉంటుంది. ముఖ్యంగా వైరల్ జ్వరాలు, మలేరియా, డెంగీ, టైఫాయిడ్ వంటి జ్వరాల నుంచి త్వరగా కోలుకుంటారు. అలాగే ప్లేట్‌లెట్ల సంఖ్య కూడా పెరుగుతుంది. డెంగీ వచ్చిన వారికి ఈ రసం ఎంతగానో మేలు చేస్తుంది.

**షుగర్ సమస్యకు..**

తిప్పతీగను ఆయుర్వేద భాషలో మధునాశినిగా పిలుస్తారు. అంటే షుగర్‌ను తగ్గిస్తుందన్నమాట. తిప్పతీగ రసాన్ని తాగితే శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీంతో షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. శరీర మెటబాలిజం మెరుగు పడుతుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు తిప్పతీగ రసాన్ని సేవిస్తుంటే మేలు జరుగుతుంది. అలాగే ఈ రసాన్ని సేవించడం వల్ల డయాబెటిస్ కారణంగా వచ్చే ఇతర సమస్యలు కూడా తగ్గుతాయి. షుగర్ ఉన్నవారికి తిప్పతీగ అద్భుతంగా పనిచేస్తుంది. తిప్పతీగ రసాన్ని సేవిస్తుంటే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో అజీర్తి, అసిడిటీ, కడుపు ఉబ్బరం, మలబద్దకం నుంచి ఉపశమనం లభిస్తుంది. విరేచనాలను తగ్గించే శక్తి కూడా తిప్పతీగకు ఉంటుంది.

**కీళ్ల నొప్పులకు..**

తిప్పతీగలో బయో యాక్టివ్ సమ్మేళనాలు అనేకం ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. దీని వల్ల ఆర్థరైటిస్, గౌట్ వంటి వ్యాధుల కారణంగా వచ్చే వాపులు, నొప్పులు తగ్గుతాయి. కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్లు మరింత మృదువుగా కదులుతాయి. అరిగిపోయిన గుజ్జు మళ్లీ ఉత్పత్తి అవుతుంది. కీళ్లు ఆరోగ్యంగా మారుతాయి. తిప్పతీగ రసాన్ని సేవిస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. ఇది సహజసిద్ధమైన అడాప్టొజెనిక్‌గా పనిచేస్తుంది. దీని రసాన్ని సేవిస్తుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. తిప్పతీగ ఆకుల రసాన్ని సేవిస్తుంటే లివర్ క్లీన్ అవుతుంది. లివర్‌లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. లివర్ డిటాక్స్ అవుతుంది. ఫ్యాటీ లివర్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఇలా తిప్పతీగ రసాన్ని రోజూ సేవిస్తుండడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అయితే దీన్ని వైద్యుల పర్యవేక్షణలో వాడాల్సి ఉంటుంది.

## రోజుకు ఎన్నిసార్లు భోజనం చేస్తే ఆరోగ్యానికి మంచిది..?



మనం ఆరోగ్యం ) గా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం ఎంత ముఖ్యమో.. వేళకు తినడం కూడా అంతే ముఖ్యం. శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే విటమిన్లు మినరల్స్ , ఫైబర్ లాంటి వాటిని రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం చాలా అవసరం. ఇక రోజుకు ఎన్నిసార్లు తినాలనేది సాధారణ అంశం. దీనికి ఒక ప్రామాణికం అంటూ ఏమీ ఉండదు. నిజానికి రోజుకు ఎన్నిసార్లు తినాలనేది వ్యక్తుల శారీరక స్థితినిబట్టి వేర్వేరుగా ఉంటుంది.

సాధారణంగా అయితే ఒక ఆరోగ్యవంతమైన వ్యక్తి ప్రతిరోజు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడు పూటలా ఆహారం తీసుకోవడం సముచితమని వైద్యులు చెబుతున్నారు. అయితే సాధారణ బరువు కంటే తక్కువ ఉన్నవారు, ఏదైనా శారీరక అనారోగ్య సమస్యతో బాధపడుతున్నవారు రోజుకు నాలుగుసార్లు తినడం మంచిదని అంటున్నారు. డయాబెటిక్ పేషెంట్లు కూడా రోజులో ఎక్కువసార్లు కొద్దికొద్దిగా తినడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఎందుకంటే వారు ఎక్కువసేపు ఆకలితో ఉంటే సమస్య మరింత పెరుగుతుందని అంటున్నారు.

అదేవిధంగా ఊబకాయంతో బాధపడేవారు లేదా సాధారణం కంటే ఎక్కువ బరువు ఉన్నవారు రోజుకు రెండు లేదా మూడుసార్లు తిన్నా తేలికపాటి ఆహారం తీసుకోవడం మంచిదని వైద్యులు సలహా ఇస్తున్నారు. ఇక ఎవరైనా సరే ఆహారంలో అన్ని పోషకాలు సమపాళ్లలో ఉండేలా చూసుకోవాలని వైద్యులు చెబుతున్నారు. ఉదయం అల్పాహారంలో ప్రొటీన్లు, విటమిన్లు సమృద్ధిగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు. మధ్యాహ్నం తక్కువ కేలరీల ఆహారం, సాయంత్రం త్వరగా జీర్ణమయ్యే ఆహారాలను తీసుకోవాలని అంటున్నారు.

అయితే వ్యక్తులు వారి శారీరక స్థితిని బట్టి రోజుకు ఎన్నిసార్లు తినాలో నిర్ణయించుకోవాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అయితే ఎన్నిసార్లు తీసుకున్నప్పటికీ ప్రతిరోజు నిర్ణీత సమయాన్ని పాటించడం మేలని అంటున్నారు. ప్రతిరోజూ నిర్ణీత సమయంలో తినడంవల్ల జీర్ణవ్యవస్థ సరిగ్గా పని చేస్తుందని చెబుతున్నారు.